ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ:18.08.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. సమగ్ర మానవ కేంద్రీకృత ప్రపంచ అభివృద్ధి ఒడంబడికను, గ్లోబల్ సౌత్ వర్చువల్ సమ్మిట్ ముగింపు సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిపాదించారు.
2. ఆరోగ్య సంరక్షణ , నిపుణుల భద్రత కోసం అవసరమయ్యే చర్యలను సూచించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది.
3. ముంబాయిలో జరిగిన ఉగ్రవాద దాడుల లో నిందితుడు తహవుర్ హుస్సేన్ రాణాను భారత్‌కు అప్పగించవచ్చని అమెరికా కోర్టు తీర్పునిచ్చింది.
4. గాజాలో కాల్పుల విరమణ సాధించేందుకు దౌత్యపరమైన ప్రయ త్నాల్లో భాగంగా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈరోజు ఇజ్రాయెల్‌లో చేరుకుంటారు.

**PRIME MINISTER :** సమగ్ర మానవ కేంద్రీకృత ప్రపంచ అభివృద్ధి ఒడంబడికను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రతిపాదించారు. గ్లోబల్ సౌత్ వర్చువల్ సమ్మిట్ ముగింపు సమావేశంలో నిన్న ప్రధానమంత్రి ఈ ప్రతిపాదన చేశారు. శిఖరాగ్ర సదస్సు ఫలితాలు వివిధ దేశాలు కలిసి ముందడుగు వేసేందుకు దోహదపడుతాయన్న ఆశాభావాన్ని ప్రధానమంత్రి వ్యక్తం చేశారు. నిర్దేశిత లక్ష్యాలను, సాధించే ప్రయత్నాలను శిఖరాగ్ర సదస్సు ఫలితాలు పెంచుతాయని పేర్కొన్నారు. అంతకుముందు గ్లోబల్ సౌత్ దేశాలు పరస్పరం బలోపేతం అయ్యేందుకు ఐక్యంగా నిలబడాలని మోదీ పిలుపునిచ్చారు. **(NSD)**

**HEALTH :** ఆరోగ్య సంరక్షణ నిపుణుల భద్రత కోసం అవసరమయ్యే చర్యలను సూచించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. రెసిడెంట్ వైద్యుల సంఘాల సమాఖ్య, భారత వైద్య మండలితో సహా వివిధ ఆరోగ్య సంరక్షణ సంస్థలు వ్యక్తం చేసిన ఆందోళనలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై కమిటీకి తమ సూచనలను అందించాల్సిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. ఆరోగ్య సంరక్షణ సిబ్బంది, హింసను ఎదుర్కొన్న 6 గంటల్లోగా

FIR నమోదు చేయాలని ప్రభుత్వ ఆస్పత్రులను ఆదేశిస్తూ కేంద్రప్రభుత్వం ఒక నోటీసును జారీ చేసింది. నిర్ణీత వ్యవధిలోగా FIR దాఖలు చేసే విషయంలో సంస్థ అధిపతి బాధ్యత వహించాలని పేర్కొంది. **(NSD)**

**CBI – PROBE :** దేశవ్యాప్తంగానిరసనలకు దారితీసిన కోల్‌కతా వైద్యురాలిపై అత్యాచారం-హత్య కేసులో నిందితుడు సంజయ్ రాయ్ మానసిక పరిస్థితిని అంచనా వేసేందుకు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (CBI) మానసిక పరీక్షలు నిర్వహిస్తుంది. ఢిల్లీలోని సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ ( CFSL) నుండి మానసిక, ప్రవర్తనా విశ్లేషకుల బృందం అవసరమైన పరీక్షలను నిర్వహించేందుకు కోల్‌కతాకు చేరుకుందని అధికారులు తెలిపారు. సీబీఐ ఇప్పటికే రాయ్‌ను అదుపులోకి తీసుకుంది. ఇదిలావుండగా, ఆర్ జి కర్ వైద్య కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ డాక్టర్ సందీప్ ఘోష్‌ను సీబీఐ నిన్న వరుసగా రెండో రోజు కూడా కొన్ని గంటల పాటు ప్రశ్నించింది. మరో దఫా విచారణ నిమిత్తం సీబీఐ కార్యాలయానికి హాజరు కావాల్సిందిగా ఆయనకు సమన్లు జారీ చేశారు. **(NSD)**

**KOKLATA-BNSS :** కోల్ కత్తాలోని ఆర్జీకర్ వైద్య కళాశాల పరిసర ప్రాంతాల్లో ఐదుగురి కంటే ఎక్కువ మంది గుమిగూడడాన్ని నిషేధించారు. ఈ ప్రాంతంలో భారతీయ నాగరిక సురక్ష సంహితలోని 163 సెక్షన్ ను విధిస్తూ.. కోల్ కత్తా పోలీసులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు ఈరోజు నుంచి 7 రోజుల పాటు అమల్లో ఉంటాయి. ఈ నెల 14వ తేదీన కళాశాలలో జరిగిన సంఘటనలతో సంబంధాలు ఉన్నాయన్న ఆరోపణపై ఇద్దరు SFI కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. **(NSD)**

**RAJNATH VISIT :** కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెన్నై లో ఈరోజు భారత తీర రక్ష కదళానికి చెందిన అత్యాధునిక సముద్ర తీర పరిరక్షక సమన్వయ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. చెన్నైలో సముద్ర కాలుష్య స్పందన కేంద్రాన్ని , పుదుచ్చేరిలో కోస్ట్ గార్డ్ ఎయిర్ ఎన్‌క్లేవ్‌ను కూడా కేంద్రమంత్రి ప్రారంభి స్తారు. చెన్నై సముద్ర కాలుష్య సంఘటనలు , ముఖ్యంగా తీరప్రాంత రాష్ట్రాలకు అనుకొని ఉన్న జలాల్లో చమురు , రసాయనాలు చిందటం వంటి సంఘటనలకు ప్రతిస్పందనలను సమన్వయం చేయడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుంది. దివంగత ఎం. కరుణానిధి జయంతి సందర్భంగా స్మారక నాణేన్ని కూడా రక్షణ మంత్రి విడుదల చేస్తారు. **(NSD)**

**US COURT – RANA :** ముంబాయిలో జరిగిన ఉగ్రవాద దాడుల నిందితుడు తహవుర్ హుస్సేన్ రాణాను భారత్‌కు పంపవచ్చని అమెరికా కోర్టు తీర్పునిచ్చింది. కాలిఫోర్నియాలోని అమెరికా అప్పీళ్ల కోర్టు

రాణాను అప్పగించడానికి ఇండో-యుఎస్ అప్పగింత ఒప్పందం అనుమతిస్తుందని పేర్కొంది. 160 మందికి పైగా మరణించిన 2008 ముంబాయి ఉగ్రవాద దాడుల్లో పాల్గొన్నాడన్న ఆరోపణలు రాణాపై ఉన్నాయి. 63 ఏళ్ల రాణా తనను భారత్‌కు పంపాలని భావిస్తున్న చర్యలకు వ్యతిరేకంగా దాఖలు చేసిన అప్పీల్‌పై న్యాయస్థానం ఈ తీర్పు వెలువరించింది. ముంబాయి దాడుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న రాణాను భారత్‌కు అప్పగించాలన్న దిగువ కోర్టు న్యాయమూర్తి ఆదేశాలను అతను సవాలు చేశాడు. 2008 నవంబరు 26న జరిగిన దాడులతో సంబంధం ఉన్న ఆరోపణలపై రాణా లాస్ ఏంజిల్స్ జైలులో ఉన్నాడు. దాడుల ప్రధాన కుట్రదారుల్లో ఒకరైన పాకిస్థానీ-అమెరికన్, లష్కరే తోయిబా ఉగ్రవాది డేవిడ్ కోల్‌మన్ హెడ్లీతో రాణాకు సంబంధాలు ఉన్నట్లు భావిస్తున్నారు. పాకిస్థాన్‌కు చెందిన ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ తో కూడా అతనికి సంబంధాలున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. **(NSD)**

**US-ISRAEL:** గాజాలో కాల్పుల విరమణ సాధించేందుకు దౌత్యపరమైన ప్రయ త్నాల్లో భాగంగా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఈరోజు ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌కు చేరుకుంటారు. గ త ఏ డాది అక్టోబర్‌లో దక్షిణ ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు దాడి చేసిన తర్వాత ఆయన పశ్చిమాసియాలో పర్యటించడం ఇది తొమ్మిదోసారి. ఇజ్రాయెల్ , హమాస్ మధ్య కైరోలో కొనసాగించాల్సిన పరోక్ష శాంతి చర్చలను అమెరికా అగ్ర దౌత్యవేత్త పర్యవేక్షిస్తారు. గురు , శుక్రవారాల్లో జరిగిన దోహ్ శాంతి చర్చల అనంతరం అమెరికా ఆదేశాల మేరకు కాల్పుల విరమణపై ఆశలు ఏర్పడ్డాయి. ఇజ్రాయెల్ అధ్యక్షుడు ఇస్సాక్ హెర్జోగ్, ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు, రక్షణ మంత్రి యోవ్ గాలంట్‌లను బ్లింకెన్ కలుస్తారని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ఖతర్‌లోని దోహాలో జరిగిన పరోక్ష శాంతి చర్చల్లో భాగమైన మొసాద్ డైరెక్టర్, షిన్ బెట్ చీఫ్ డేవిడ్ బర్నియాను అమెరికా విదేశాంగ మంత్రి కలుస్తారని కూడా అధికార వర్గాలు తెలిపాయి. **(NSD)**

**NEPAL FM - INDIA VISIT :** నేపాల్ విదేశాంగ మంత్రి డాక్టర్ అర్జూ రాణా దేవుబా.. ఈరోజు నుండి ఐదు రోజుల పాటు భారతదేశంలో పర్యటిస్తారు. ఈ అధికారిక పర్యటన లో భారత్ - నేపాల్ మధ్య సాధారణ , ఉన్నత స్థాయి పరస్పర సంప్రదింపులు జరుగుతాయని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. పొరుగు దేశాలతో మైత్రి విధానంలో నేపాల్ భారత్ కు ప్రాధాన్యత భాగస్వామి అని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ పర్యటన ద్వైపాక్షిక సహకార పురోగతిని చర్చించడానికి , సమీక్షించడానికి ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత పెంపొందించడానికి అవకాశం కల్పిస్తుందని కూడా తెలిపింది. **(NSD)**

**JAISHANKAR KUWAIT VISIT :** విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఈరోజు కువైట్ లో అధికారిక పర్యటనకు బయల్దేరి వెళ్తారు. పర్యటన సందర్భంగా కువైట్ విదేశాంగ మంత్రి అబ్దుల్లా అలీ అల్-యాహ్యాను డాక్టర్ జైశంకర్ కలుసుకుంటారు. డాక్టర్ జైశంకర్ పర్యటన రెండు దేశాల మధ్య రాజకీయ , వాణిజ్య, పెట్టుబడులు, ఇంధనం, భద్రత, సాంస్కృతిక, దౌత్యపరమైన, ప్రజల మధ్య సంబంధాలతో సహా ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. **(NSD)**

**TTD-FIRE ACCIDENT :** తిరుపతిలోని తిరుమల తిరుపతి దేవస్థానాల పరిపాలన భవనంలో నిన్న అగ్నిప్రమాదం జరిగింది. ఆ భవనంలోని ఇంజనీరింగ్ సెక్షన్ లో చెలరేగిన మంటలను తిరుమల తిరుపతి దేవస్థానం సిబ్బంది అదుపు చేశారు. ఈ సంఘటనపై అసిస్టెంట్ ఇంజనీర్ భాస్కర్ అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రమాదస్థలాన్ని దేవస్థానం చీఫ్ విజిలెన్స్ అధికారి శ్రీధర్ పరిశీలించారు. దేవస్థానానికి, రోడ్డు పనులకు సంబంధించిన ఫైళ్లు ఈ సంఘటనలో దగ్ధమయ్యాయని ఆయన పరిశీలనలో తేలింది. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. **(NSD)**

**IMD-WEATHER WITH VC :** వచ్చే 2-3 రోజుల పాటు దేశంలోని తూర్పు భాగంలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. దక్షిణ బంగ్లాదేశ్‌పై ఏర్పడిన అల్పపీడనం రేపటికి ఉత్తర-వాయువ్య దిశగా ప్రయాణించే అవకాశాలున్నాయి. దీనివల్ల బంగ్లాదేశ్ , పశ్చిమ బెంగాల్ పరిసర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ ప్రభావంతో పశ్చిమ బెంగాల్ లోని గంగానది తీరప్రాంతం , ఒడిశా, జార్ఖండ్, బీహార్, ప బెంగాల్ లోని ఉప-హిమాలయ ప్రాంతం సిక్కిం, అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలో ఈ నెల 20వ తేదీ వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆ శాఖ తెలిపింది. వచ్చే రెండు రోజుల్లో కేరళ , తమిళనాడు, లక్షద్వీప్‌లలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. **(NSD)**

**PRIME MINISTER :** Prime Minister Narendra Modi has proposed a comprehensive human-centric Global development compact on behalf of India. The Prime Minister has proposed the compact in his closing remarks of the 3rd Voice of the Global South virtual Summit, yesterday. He said, the outcomes of the summit paved the way to move forward together and expressed confidence that it will boost the efforts to achieve goals set up by Global South nations. Earlier, Prime Minister Modi called on the nations of the Global South to stand united in one voice to become each other's strength. He also expressed concern on the current global atmosphere of uncertainty and challenges.

**HEALTH :**Union government has decided to form a committee to suggest all possible measures for ensuring the safety of healthcare professionals. The government made the decision after considering the concerns expressed by various healthcare stakeholders, including FORDA and IMA. It has also

invited the state governments to present their suggestion to the committee on the matter. On Friday, the central government released a notice, directing government hospitals to register an FIR within six hours against any verbal abuse or physical violence meted out to healthcare staff. The government also said the head of institution shall be responsible for filing an FIR within the stipulated time period. The central government's notice comes amid massive uproar across the nation over the rape-murder of a trainee doctor at Kolkata's RG Kar Medical College.

**CBI – PROBE :** Central Bureau of Investigation (CBI) will conduct a psychological assessment of Sanjay Roy, the accused in rape-and-murder case of Kolkata doctor that has triggered nationwide protests. Officials said, a team of psychological and behavioural analysts from the Central Forensic Science Laboratory (CFSL) in Delhi has arrived in Kolkata to conduct the necessary tests. The CBI has already taken Roy into custody. Meanwhile, former principal of RG Kar Medical College and Hospital, Dr Sandip Ghosh, was questioned for several hours by the CBI for the second consecutive day yesterday. He has been summoned again at the CBI office for another round of questioning.

**KOKLATA-BNSS :** The Kolkata Police has imposed Section 163 of Bharatiya Nagarik Suraksha Sanhita, 2023 around RG Kar Medical College and Hospital for seven days with effect from today to prevent unlawful gathering of five or more people in the area. Two leader's of Students Federation of India have been picked up from Behala area by Police in connection with the vandalism that occurred on the intervening night of August 14th at the Medical College.Meanwhile the former principal of the RG Kar Medical College and Hospital has been again called by CBI interrogation at CGO Complex today. He was also interrogated yesterday.

**US COURT – RANA** : A US court has ruled that 26/11 Mumbai terror attacks accused Tahawwur Hussain Rana can be sent to India. The US Court of Appeals in California said that the Indo-US extradition treaty permits extradition of Rana. He is wanted in India for his role in the 2008 Mumbai terror attacks that killed over 160 people. The ruling came on an appeal filed by 63-year old Rana against any move to send him to India. He had challenged a magistrate judge's order that categorised him as extraditable to India for his role in the Mumbai attacks. Rana is in a Los Angeles jail over charges linked to the 26/11 attacks. Rana is known to be associated with Pakistani-American Lashkar-e-Taiba (LeT) terrorist David Coleman Headley, one of the main conspirators of the attacks. He is also accused of having links with Pakistan's Inter-Services Intelligence (ISI).

**US-ISRAEL :** The US Secretary of State Antony Blinken will arrive in Tel Aviv in Israel today as part of Washington's diplomatic push to achieve a ceasefire in Gaza. This is his ninth trip to the West Asia since Hamas terrorists attacked southern Israel in October last year. The top US diplomat will oversee the indirect peace talks between Israel and Hamas to be continued in Cairo. After the Doha peace talks held on Thursday and Friday, at the behest of the US, there are hopes of a ceasefire. Blinken, according to Israeli officials will meet the President of Israel, Issac Herzog, Prime Minister Benjamin Netanyahu and defence minister Yoav Gallant. Sources also said that the US Secretary of State will meet David Barnea, Mossad director and Shin Bet chief, who were part of the indirect peace talks in Doha, Qatar. On 7th October last year Hamas terrorists swarmed into southern Israel killing around 1200 people and kidnapping 251 more who were forcibly taken to Gaza. Of the 251 hostages, 111 are still in Gaza. The diplomatic efforts for talks are taking place in the shadow of a feared regional escalation as Iran has been threatening to retaliate against Israel after Hamas leader Ismail Haniyeh in Tehran was killed on 31st last month. The US has been repeatedly warning Iran not to go ahead with any retaliatory action against Israel.

**RAJNATH VISIT :** Defence Minister Rajnath Singh will inaugurate a new state-of-the-art Maritime

Rescue Coordination Centre of the Indian Coast Guard during his visit to Chennai today. He will also inaugurate the Marine Pollution Response Centre in Chennai and the Coast Guard Air Enclave in Puducherry. The Pollution Centre, located at the Chennai port, represents a pioneering step in marine pollution management. It will also play a crucial role in coordinating responses to marine pollution incidents, particularly oil and chemical spills in the waters adjoining coastal states. The new facilities are poised to play a pivotal role in ensuring robust maritime security and providing efficient responses to emergencies. Later, he is also scheduled to release a commemorative coin in honor of late M. Karunanidhi on his birth centenary.

**JAISHANKAR KUWAIT VISIT :** External Affairs Minister Dr S Jaishankar will be on an official visit to Kuwait today. During the visit, Dr Jaishankar will meet his Kuwait counterpart, Abdullah Ali Al-Yahya. He is also expected to call on the leadership of Kuwait. Dr Jaishankar's visit will enable both sides to review various aspects of bilateral relations between the two countries including political, trade, investment, energy, security, cultural, consular and people-to-people contacts.

**TTD-FIRE ACCIDENT :** A fire broke out in the Engineering Section of Tirumala Tirupati Devasthanams (TTD) Administrative Building located in Tirupati yesterday. TTD staff managed to extinguish the flames. Following the incident, Assistant Engineer Bhaskar filed a complaint, prompting the Alipiri police to register a case. TTD CVSO, Sridhar inspected the Engineering Section of the TTD Administrative Building, where the fire occurred. He noted that several files related to temple and road works were damaged in the fire but assured that the data is safe as the same was being maintained in E-Office. Mr. Sridhar also mentioned that the investigation into the cause of the fire accident is ongoing. The investigation is currently focused on determining whether the fire was accidental or if there is any foul play involved.

**NEPAL FM - INDIA VISIT :** Nepal's Minister for Foreign Affairs, Dr. Arzu Rana Deuba, will arrive in India today on a five-day official visit, at the invitation of External Affairs Minister Dr S Jaishankar. In a statement, Ministry of External Affairs (MEA) said, this visit aligns with the tradition of regular high-level exchanges between India and Nepal. The MEA noted that Nepal is a priority partner in India's Neighbourhood First policy. The visit will provide an opportunity for both nations to discuss and review the progress of bilateral cooperation and to further advance their ties, it added. Nepal's Foreign Ministry in a statement announced that Dr. Deuba will hold meetings with Dr Jaishankarher to discuss matters of mutual interest aimed at strengthening Nepal-India relations and promoting cooperation.

**IMD-WEATHER WITH VC :** India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall over Eastern part of the country for the next 2-3 days. A low Pressure Area over south Bangladesh is likely to move north-northwestwards and become a well-marked Low pressure area over Bangladesh and adjoining Gangetic West Bengal by tomorrow. The IMD said, under this influence, heavy to very heavy rainfall is expected over Gangetic West Bengal, Odisha, Jharkhand, Bihar, Sub-Himalayan West Bengal, Sikkim, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram and Tripura till 20th of this month. The weather department also forecast isolated heavy to very heavy rainfall over Kerala, Tamil Nadu and Lakshadweep during the next two days. Meanwhile, the IMD said, Delhi is expected to witness a generally cloudy sky with light rain followed by rain or thundershowers throughout the week. Pallavi Parmar, Akashvani News, Delhi.